



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
నవంబరు 27, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-



2లో

## గవర్నర్ అంటే గౌరవం లేదు

మహిళను కాబట్టే ఈ అవమానాలు

రాష్ట్ర సర్కార్‌పై గవర్నర్ తమిళిసై ఫైర్


2లో

## నటి జీవితకు రూ.1.5 లక్షలు టోకరా!

## ఒక్కరి పైనే చార్జిషీట్



ఏ1గా వ్యాపారవేత్త సమీర్ మహేంద్రు

ఢిల్లీ మద్యం కేసులో తొలి చార్జిషీట్ దాఖలు

ఇందులోనూ లేని మనీశ్ సిసోడియా పేరు

ప్రధాని క్షమాపణ చెప్పాలి: కేజ్రీవాల్

2లో

## ఒకేసారి రాష్ట్రంలో 56 టిఫా స్కాన్ యంత్రాలు ప్రారంభం

20 కోట్లతో 2 నెలల్లోనే ఏర్పాటు

వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్



హైదరాబాద్, నవంబర్ 26 : కోటి ఎకరాల మాగాణంతో మరో హరిత విప్లవం. చేపల పెంపకంతో నీలి విప్లవం, మాంసం ఎగుమతులతో గులాబీ విప్లవం, పాడి పరిశ్రమకు చేయూతతో క్షీర విప్లవం సృష్టించి ఆర్థిక భరోసా కల్పించిన తెలంగాణ ప్రభుత్వం.. సకల సౌకర్యాలతో వైద్యాన్ని ప్రజల చెంతకు చేర్చి ఆరోగ్య విప్లవాన్ని సాధిస్తున్నది. అందులో భాగంగా పుట్టబోయే పిల్లలు గర్భంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారు? ఏమైనా లోపాలు ఉన్నాయా? అప్పటికప్పుడే సరిదిద్దవచ్చా? పుట్టాక చికిత్స చేయాలా? అనే అంశాలపై స్పష్టత ఇచ్చే టిఫా(టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ అనామలీస్) స్కాన్ యంత్రాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 44 ప్రభుత్వ

(మిగతా 2వ పేజీలో)

# రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తం

'సాగు చట్టాల రద్దు' హామీలను అమలు చేయాలని డిమాండ్


కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నా

రైతు, గిరిజన సంఘాల నాయకుల అరెస్టు



హైదరాబాద్, నవంబర్ 26 (): కేంద్ర ప్రభుత్వ రైతు, గిరిజన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, ఆదివాసీ అటవీ హక్కుల సంరక్షణ సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలను రద్దు సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని, అటవీ సంరక్షణ నియమాలు -2022 ఉపసంహరించుకోవాలని, రైతు రుణ విముక్తి చట్టం తేవాలనే డిమాండ్లతో సంయుక్త కిసాన్ మోర్చా చలో రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో రాజ్‌భవన్ ముట్టడికి రైతు, గిరిజన సంఘాల నాయకులు యత్నించారు. ఖైరతాబాద్ మెట్రోస్టేషన్ నుంచి రాజ్‌భవన్ వైపు బయలుదేరగా పోలీసులు అడ్డుకోవటంతో ఉద్రిక్తత నెలకొన్నది. దీంతో నాయకులు ఖైరతాబాద్ మెట్రోస్టేషన్ వద్దే బైఠాయించారు. వారిని పోలీసులు అరెస్టుచేశారు. ఈ సందర్భంగా రైతు, గిరిజన సంఘాల నేతలు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ సర్కారు రైతులను అన్నింట్లోనూ వంచిస్తున్నదని ఆరోపించారు. పంటలకు మద్దతు ధరకు గ్యారెంటీ చట్టం చేయాలని, రైతు రుణ విముక్తి చట్టం చేయాలని, విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలనే ఉద్యమంలో సుమారు 80 వేలమందిపై అక్రమ కేసులు పెట్టారని, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, లఖింపూర్‌కకేరీలో ఐదుగురి మృతికి కారకుడైన అప్పటి కేంద్ర మంత్రి అజయ్‌మిశ్రా కుమారుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్రం దిగిరాకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సంయుక్త కిసాన్ మోర్చా, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు పశ్య పద్మ, టీ సాగర్,

(మిగతా 2వ పేజీలో)


2లో

## పీఎస్ఎల్‌వీ-సీ54 ప్రయోగం విజయవంతం..

9 ఉపగ్రహాలతో నింగిలోకి రాకెట్



విలేకరులుగా
పని చేయాలని అనుకుంటున్నారా?

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్
దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి,
ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో
మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి
ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జ్
9949222450

యాదాద్రి జిల్లాలోని మండల రిపోర్టర్లుగా
పని చేయాలనే ఉత్సహవంతులు సంప్రదించండి
గణేష్ సాగర్.
యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్
9908710655

రంగారెడ్డి జిల్లా పరిధిలోని మండల
విలేకరులుగా పనిచేయుటకు
ఉత్సాహం ఉన్న వారు... సంప్రదించండి
సంగిశెట్టి ధనుంజయ్
రంగారెడ్డి జిల్లా రూరల్ స్టాఫ్ రిపోర్టర్
918074058200

## ప్రమాణ స్వీకారోత్సవానికి పొన్నాలను ఆహ్వానించిన రుద్రరాజు

ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన గిడుగు రుద్రరాజు డిసెంబర్ 9న బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే తన ప్రమాణం స్వీకారానికి హాజరు కావాలని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను రుద్రరాజు ఆహ్వానించారు. హైదరాబాద్ కు వచ్చిన రుద్రరాజు, పొన్నాలను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రుద్రరాజుకు పొన్నాల కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో పనిచేసిన రుద్రరాజును అధిష్టానం గుర్తించి ఏపీ పీసీసీ చీఫ్ గా అవకాశం కల్పించడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రుద్రరాజుకు పొన్నాల సూచించారు.

# ఈ కోర్ట్స్ ప్రాజెక్టు ప్రారంభించిన మోడీ

ఢిల్లీ: సుప్రీంకోర్టు ఆవరణలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కోర్ట్స్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇందులో వర్చువల్ జస్టిస్ క్లాక్, డిజిటల్ కోర్టు, జస్టిస్ మొబైల్ యాప్ 2.0, S3WaaS వెబ్‌సైట్‌తో పాటు పలు వెబ్ సైట్లు ఈ కోర్ట్స్ ప్రాజెక్టులో ఉన్నాయి. వర్చువల్ జస్టిస్ క్లాక్ ద్వారా రోజు, వారం లేదా నెల వారీగా పరిష్కరించిన కేసులు, పెండింగ్ కేసుల వివరాలను తెలియజేయనున్నారు. కేసుల స్టేటస్ ను పబ్లిక్ కు తెలియజేయడం ద్వారా న్యాయ స్థానాల పనితీరును పారదర్శకంగా ఉంచే ప్రయత్నం జరుగుతోంది. కక్షిదారులు, లాయర్లు, న్యాయ వ్యవస్థలకు డిజిటల్ సేవలు అందించనున్నారు.



### భారత్ వైపు ప్రపంచం చూపు

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థతో ప్రపంచ వ్యాప్తంగా భారత్ ఇమేజ్ పెరుగు తోందని మోడీ అభిప్రాయపడ్డారు. యావత్ ప్రపంచం దృష్టి భారత్ పైనే ఉందని మోడీ చెప్పారు. దేశం ముందు ఎన్నో కొత్త అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అన్ని అడ్డంకులు దాటుకుంటూ ముందుకు వెళుతున్నామని మోడీ వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ ప్రతిష్టను పెంచడమే తన కర్తవ్యం అని మోడీ చెప్పారు. 14 ఏండ్ల క్రితం ఇదే రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్న సమయంలో ముంబైలో టెర్రర్ అటాక్ జరిగిన విషయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారు. ముంబై ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించాడు.



## బీజేపీ, కాంగ్రెస్ కేసీఆర్‌కు అమ్ముడుపోయినై : షర్మిల

కేసీఆర్‌కు బీజేపీ, కాంగ్రెస్‌లు అమ్ముడుపోయాయని వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. కేసీఆర్ అవినీతిని ప్రశ్నించేందుకు పార్టీ పెట్టినట్లు చెప్పారు. ములుగు జిల్లాలో షర్మిల పాదయాత్ర కొనసాగుతోంది. మల్లంపల్లి గ్రామాన్ని మండలం చేస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ 8 ఏళ్లైనా నెరవేర్చలేదని మండిపడ్డారు. మల్లంపల్లిని ఎందుకు మండలంగా చేయలేదని ఆమె ప్రశ్నించారు. కేసీఆర్‌కు పరిపాలన చేతకాదని.. ఎన్నికలు ఉన్నప్పుడే బయటకు వస్తారని షర్మిల విమర్శించారు. దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం బతికుంటే కేసీఆర్ ఆగడాలు సాగేవి కావన్నారు. కాళేశ్వరం పేరుతో 70 వేల కోట్ల అవినీతి చేసినా విపక్షాలు ప్రశ్నించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో వైఎస్సార్ సంక్షేమ పాలన తిరిగి తీసుకొస్తామని చెప్పారు.



## జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్ ముఖ్యఅతిథిగా హాజరైన యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్‌గౌడ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 26 : శనివారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని, మాణిక్య నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్లో, ఢిల్లీ వరల్డ్ స్కూల్ మేనేజ్మెంట్ నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ విచ్చేసి ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో ఏర్పాటు చేసినటువంటి వివిధ రకాల పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ విద్యార్థులను చదువులోనే కాకుండా అన్ని రంగాలలో, తీర్చిదిద్దుతున్న ఢిల్లీ వరల్డ్ స్కూల్ మేనేజ్మెంట్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ వరల్డ్ స్కూల్ డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ గ్రీష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.



## ఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 26 : శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పీపీ నగర్ పరిధిలో హాసిని క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి , ఈ కార్యక్రమంలో నవాబ్, సింగారం మల్లేష్, దాసారం లక్ష్మణ్, చందు, మురళి, రమేష్, రవి, రావుల శేషగిరి యువసేన సభ్యులు భరత్, నవీన్, మహేందర్ రెడ్డి, తదితర బిఆర్ఎస్ నాయకులు

## ఎల్ ఓ సి సి ఎం ఆర్ ఎఫ్ 2.00.000 ల చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి




హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్ లోని తమ నివాసంలో కల్వకుర్తి పట్టణానికి చెందిన ఎండి సిరాజ్ మరియు జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ సోదరుడు సుధీర్ సింగ్ కి ఆసుపత్రిలో అయ్యే ఖర్చులకు ఇరువురికీ 2,00,000/-ల రూపాయల చొప్పున ఎల్ ఓ సి (సి ఎం ఆర్ ఎఫ్) చెక్కులను అందించారు. నిన్నరాత్రి కడ్తాల మండల కో ఆప్షన్ సభ్యులు జాంగీర్ బాబా సోదరుని వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అంబేద్కర్ కఠోర శ్రమ వల్లే రాజ్యాంగ నిర్మాణం బడంగ్ పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 73వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి పాల్గొన్నారు కొత్త. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ డా.బి ఆర్ అంబేద్కర్ కఠోర శ్రమ వల్లే రాజ్యాంగ నిర్మాణం సాధ్యం అయ్యిందని అన్నారు. అటువంటి సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలకు పెద్దపీట వేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి, ఏనుగు జంగా రెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు ఎర్ర జైహింద్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ భారీ తదితరులు పాల్గొన్నారు.



## రాగన్నగూడలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

### నియమ నిష్ఠలతో అయ్యప్ప పూజలు.. బిజెపి నేత అందెల శ్రీరాములు యాదవ్

బాలాపూర్, వార్తా మిర్రర్ : రాగన్నగూడ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందేల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ కార్తీక మాసం ప్రారంభం నుంచి అయ్యప్ప మాలధరణతో లక్షలాది మంది భక్తులు కఠిన నియమ నిష్టలతో స్వామి వారి సేవలో తరిస్తారని గుర్తు చేశారు. వ్యసనాలకు బానిస కాకుండా ఈ 41రోజుల తరహాలోనే తదుపరి జీవితాన్ని కొనసాగిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించ వచ్చని భక్తులకు శ్రీరాములు సూచించారు. అయ్యప్ప స్వాముల దీక్షాకాలంలో మహిళలు సైతం నియమనిష్టలతో పూజల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనం అన్నారు అందెల శ్రీరాములు. బడంగ్ పేట కార్పొరేషన్ అయ్యప్ప భక్తులు, స్వాములు, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శం

### దళారుల ప్రమేయం లేకుండా అర్హులకు అందుతున్న బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు

### రూ.3.20 కోట్ల విలువ చేసే కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను 320 మందికి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 26 : పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పేర్కొన్నారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని 299 మంది, బాచుపల్లి మండల పరిధిలోని 21 మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులకు రూ.3,20,37,120/- విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి ఈరోజు చింతల్ లోని తన కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదనే పెద్ద మనస్సుతో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా పేదలకు అందుతున్నాయన్నారు. స్వరాష్ట్రం సాధించిన నాటి నుండి ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యుత్తమైనది భారత రాజ్యాంగం



### బిజెపి రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : మాహేశ్వరంఅసెంబ్లీ లోని బాలాపూర్ మండల కేంద్రంలో 73 వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని బిజెపి ఎస్సి మోర్చా అధ్యక్షుడు జి నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదులుగా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ, బిజెపి రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగదినోత్స శుభాకాంక్షలు తెలుపుతూ ప్రపంచంలో ఉన్నత మేధావిగా డా బాబాసాహెబ్ అంబెద్కర్ అని కొనియాడారు. భారతదేశంలోని ప్రజలందరికి సమన్యాయం చేస్తూ అందరి కోసం తీసుకు వచ్చిన గొప్ప జాతీయ గ్రంథం భగవగీత లాంటిది అన్నారు. ,బిజెపి ప్రభుత్వాల ద్వారా భారతరత్న ఇవ్వడం, పంచాతీర్థలు 100 కోట్ల బడ్జెట్ తో ,రాష్ట్రపతి లు గా చేసి బడుగు బలహీన వర్గాలకు , పెద్దపీట వేయటం జరిగిందన్నారు. దేశంలో ఎస్సి వర్గాలు అత్యధిక , ఎంఎల్ ఏ, ఎంపిలుగా, ఉన్న పార్టీ గా అందరిదీ గా కొనసాగుతోంది అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ బిజెపి, ఎస్సి మోర్చా , యువ కిసాన్, మోర్చా నాయకులు ఏనుగు రాంరెడ్డి, కుంటి భాస్కర్, సి ఎచ్ వెంకట్ రెడ్డి , లక్ష్మరెడ్డి, సంపత్రెడ్డి,చిన్న సంజీవ ,అరవింద్, నవారు శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీనివాస, రవికాంత్, జగన్మోహన్రెడ్డి, శేఖర్రెడ్డి, సుధాకర్, అలెటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు...

# గవర్నర్ అంటే గౌరవం లేదు

హైదరాబాద్, నవంబరు 26 : రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవి అంటే తెలంగాణ ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం లేదని గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మంత్రు లు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని మండిపడ్డారు. ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై మరోసారి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్‌ను అవమానిస్తున్న తీరును ఎండగట్టారు. రాజ్‌భవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించామని, అసలు ఆయన హాజరవుతారా లేదా అనే సమాచారం కూడా ఇవ్వలేదని గవర్నర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తాను హాజరయ్యే కార్యక్రమాలకు సీఏం గైర్హాజరు అవుతారని తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఒక మహిళ ఉండటం సీఎంకు ఇష్టం ఉండదేమోనని, అందుకే ఈ రకంగా అవమానిస్తున్నారని సందేహాన్ని వ్యక్తంచేశారు. రాజ్‌భవన్‌లో ఏ కార్యక్రమం జరిగినా మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకారని, కనీస ప్రోటోకాల్‌ను పాటించరని పేర్కొన్నారు. గవర్నర్ పట్ల టీఆర్ఎస్ పార్టీ నాయకులు పక్షపాతభావం కలిగి ఉన్నారన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన అగ్నిపథ్ ఆందోళన సమయంలో రాజ్‌భవన్ ముందు ఆందోళన చేయాలని ట్వీట్ చేయడం ఏమిటని గవర్నర్ ప్రశ్నించారు. జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు కలెక్టర్లు, ఎస్పీలు ప్రోటోకాల్ పాటించడం లేదని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రసంగించే అవకాశాన్ని కూడా కల్పించడం లేదని, ప్రజల మధ్య గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించే అవకాశం లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ చర్యలన్నీ గవర్నర్ పదవిని అవమానపరచడమేనని, తెలంగాణ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన పదవిని ఏ మాత్రం గౌరవించడం లేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అప్రజాస్వామిక విధానం అమల్లో ఉందని, గవర్నర్ పదవిలో ఉన్న తనపై కూడా నిఘా ఉందని భావిస్తున్నానని గవర్నర్ తమిళిసై సంచలన విషయం వెల్లడించారు. గత నెలలో తన ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని



సందేహం వ్యక్తం చేసిన గవర్నర్ మరోసారి ఈ విషయం వెల్లడించడం జాతీయస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి, సమగ్రతకు రాజ్యాంగమే మూలమని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఏడు దశాబ్దాలకుపైగా అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, దేశంలో దృఢమైన ప్రజాస్వామ్య పునాదుల్ని నిర్మించడంలో భారతరాజ్యాంగం అత్యున్నతమైనదిగా నిలిచిందని గవర్నర్ చెప్పారు. రాజ్‌భవన్‌లో శనివారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో గవర్నర్ మాట్లాడుతూ... అందరూ రాజ్యాంగంలో పొందుపర్చిన విలువలను, ఆదర్శాలను అర్థం చేసుకోవాలని అన్నారు.

# రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తం

వేములపల్లి వెంకట్రామయ్య, ఉజ్జిని యాదగిరిరావు, రాయల చంద్రశేఖర్‌ప్రసాద్, మట్టయ్య, రమావత్ అంజయ్య నాయక్, శ్రీరామ్, బాల మల్లేశ్, పుస్తెల సృజన, సంధ్య, ఇందిరా భిక్షపతి, భాగం హేమం తరావు, సుదర్శన్‌రావు, కంజర భూమయ్య, గోవిం దరావు, కే సూర్యనారాయణ, కే రాజయ్య, బీ రామ కృష్ణారెడ్డి, టీ రాంరెడ్డి, ప్రభులింగం, కంబాల శ్రీనివాస్, దొడ్డ వెంకటయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, రామచం ద్రం, బంటు వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, ఉప్పుల కొమరయ్య తదితరులు ఉన్నారు.

**మోదీ.. మరోసారి మోసం : కూనంనేని**

ప్రధాని మోదీ మరోసారి దేశ రైతాంగాన్ని మోసం చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు ఆరోపించారు. చలో రాజ్‌భవన్ సందర్భంగా నాయకుల, రైతులు అరెస్టులను ఖండించారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు సంబంధించి స్వామినాథన్ సిఫార్సులను అమలుచేస్తున్నానని మోదీ అబద్ధాలాడుతున్నారని చెప్పారు.

# పీఎస్ఎల్వీ-సీ54 ప్రయోగం విజయవంతం.. 9 ఉపగ్రహాలతో నింగిలోకి రాకెట్

శ్రీహరికోట: పీఎస్ఎల్వీ-సీ54 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఇవాళ రాకెట్‌ను ప్రయోగించింది. ఉదయం 11.56 గంటలకు రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. మన దేశానికి చెందిన 1,117 కిలోల బరువుగల ఓషన్ శాట్-3 (ఈవోఎస్-06) ఉపగ్రహంతోపాటు మరో 8 ఉపగ్రహాలను రోదసిలోకి మోసుకెళ్లింది. ఈ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. దాదాపు 25 గంటల 30 నిమిషాల కౌంట్‌డౌన్ ముగియగానే షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ54 రాకెట్ నింగిలోకి ఎగిరిపోయింది. ఓషన్ శాట్‌తోపాటు భారత్, భూటాన్ సంయుక్తంగా రూపొందించిన భూటాన్ దేశపు ఉపగ్రహం భూటాన్ శాట్‌ను కూడా నింగిలోకి పంపారు. అదేవిధంగా బెంగళూరుకు చెందిన పిక్సెల్ సంస్థ రూపొందించిన ఆనంద్ శాట్, హైదరాబాద్‌కు చెందిన ధ్రువ సంస్థ రూపొందించిన థైబోల్ట్ శాట్-1, థైబోల్ట్ శాట్-2 ఉపగ్రహాలు, అమెరికాకు చెందిన



స్పేస్ ఫ్లైట్ సంస్థ తయారుచేసిన నాలుగు అస్ట్రోకాస్ట్ ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ54 ద్వారా అంతరిక్షంలోకి పంపించారు. రెండు గంటల వ్యవధిలో రాకెట్ ఈ 9 ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యల్లో ప్రవేశపెడుతుందని ఇస్రో సైంటిస్టులు తెలిపారు.

# ఒకేసారి రాష్ట్రంలో 56 టిఫా స్కాన్ యంత్రాలు ప్రారంభం

దవాఖానల్లో ఏర్పాటుచేసిన 56 టిఫా సానింగ్ యంత్రాలను శనివారం హైదరాబాద్‌లోని పేట్లబుర్జు దవాఖానలో హోం మంత్రి మహమూద్‌అలీతో కలిసి మంత్రి హరీశ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..గర్భిణులు టిఫా సానింగ్ కోసం ప్రైవేట్‌కు వెళ్తున్న పరిస్థితిని మార్చాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాలతో రెండు నెలల్లోనే 44 ప్రభుత్వ దవాఖానాల్లో టిఫా సానింగ్ యంత్రాలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 5న పేట్లబుర్జు దవాఖానను సందర్శించినప్పుడు సకల సదుపాయాలు ఉన్నప్పటికీ, టిఫా సానింగ్‌కు ప్రైవేట్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుందని గుర్తించామని.. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని గుర్తుచేసుకొన్నారు. అప్పటి నుంచి రెండు నెలల్లోనే రూ.20 కోట్లతో 56 టిఫా యంత్రాలు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. దీనికి సహకరించిన అధికారులు సిబ్బందిని అభినందించారు. వీటి నిర్వహణకు ఇప్పటికే రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు.

**కేసీఆర్ కిట్ పథకం ఇక్కడి నుంచే..**

మాతా శిశు సంరక్షణలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టిన కేసీఆర్ కిట్ పథకాన్ని పేట్లబుర్జు నుంచే ప్రారంభించారని మంత్రి హరీశ్ గుర్తుచేశారు. పుట్టబోయే పిల్లల్లో లోపాలను గర్భంలో ఉండగానే గుర్తించేందుకు టిఫా స్కాన్ దోహదం చేస్తుందని చెప్పారు. గర్భంతో ఉన్నప్పుడు క్రమం తప్పకుండా ఏఎన్‌సీ చెకప్స్, అమ్మఒడి వాహనాల ద్వారా రవాణా సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రసవం కోసం డెలివరీ రూంలు, ఎంసీహెచ్ కేంద్రాలు పటిష్టం చేశామని చెప్పారు. ప్రసవం తర్వాత కేసీఆర్ కిట్ అందించడంతోపాటు పిల్లలకు టీకాలు వేస్తున్నామని, పీఎన్‌సీ చెకప్స్ చేస్తున్నామని వెల్లడించారు. గర్భిణులు, బాలింతల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడంచెల సేవలను అందిస్తున్నదని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పేరొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ఇప్పటికే 155 అల్ట్రా సౌండ్ సానింగ్ యంత్రాలు ఉన్నాయని చెప్పారు. నెలకు సగటున 11 నుంచి 12 వేల పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి రూరల్, వార్తామిర్రర్ : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ చైర్మన్ బైగళ్ళ రాము ఆధ్వర్యంలో చంపాపెట్ చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం లోని ప్రతి అంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు బైగళ్ళ రామ ,రామ్ లక్ష్మణ్ సాయికిరణ్ సురేష్ ప్రవీణ్ శ్రీకాంత్ ఎండి గౌస్ పాషా మహేందర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు చదువులకు అండగా ఉంటా

### టిపిసిసి మేంబర్ బిర్ల ఆయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : బొమ్మలరామారం మండలం కాంచన గ్రామంలో మనవత్ రాజు ఆత్మహత్య చేసుకుని మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి తండ్రిని కోల్పోయిన ఇద్దరు కూతుర్లకు వారి చదువులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఆయిలయ్య



## కెసిఆర్ పాలనలో గ్రామాలలో కనీస సౌకర్యాలు లేవు

### ఆలేరు కాంగ్రెస్ నేత బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించిన బీర్ల అయిలయ్య పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ ఏ గ్రామంలో చూసిన మంచినీటి సౌకర్యం అండర్ డ్రైనేజ్ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు కూడా సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు కెసిఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని మండిపడ్డారు అర్హత ఉన్న పేద ప్రజలకు రేషన్ కార్డులు లేవని వృద్ధాప్య పింఛన్లు రావడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు పేద ప్రజలు బాగుపడాలంటే పేదరికం నిర్మూలన కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## కడ్తాల్ మండలంలో ఘనంగా భారత రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవం వేడుకలు

### తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 26: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలము గ్రామములో వివేకానంద యూత్ అసోసియేషన్ తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగము రచించిన ఆమోదించిన దినోత్సవము సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించి విద్యార్థులకు పెద్దలకు డాక్టర్ భీంరాం అంబేద్కర్ చిత్ర పటాన్ని భారత రాజ్యాంగం బుక్కులను పెన్నులను పలువురికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ వివేకా నంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలివెరు మాధవులు కడ్తాల్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సిద్దిగారి దాసు సంఘం నాయకులు మంకీ మహేష్ కాలే వెంకటేష్ పోతగల్ల మురలీ రాజేష్ ఎర్రోళ్ల జంగయ్య బి సి సంఘం నాయకులు బోసు రవి చిప్ప రాజు యూత్ నాయకులు బోళ్ళ పాండు దండుగుల సాయి కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ బాబా , బాబు జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షులు ముస్లి మహేష్ బహుజన నాయకులు శ్రీను పెద్దలు తుప్పరి వెంకటయ్య నాయకులు నార్ల కంటి చంద్ర శేఖర్ బి జే పీ నాయకులు శ్రీశైలం గౌడ్ సింగర్ కొప్పు కుమార్ వివిధ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలి : పెరుమాల్ల ప్రమోద్ కుమార్

### అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మునుగోడు, వార్త మిర్రర్: మునుగోడు : 73 వ భారత రాజ్యాంగ దినోత్సవము పురస్కరించుకొని మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాల్ల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్యాలను అందిస్తూ రూపొందించబడిన రాజ్యాంగం 1949 నవంబర్ 26 న ఆమోదించబడింది అన్నారు.మన స్వతంత్ర భారత దేశములో అన్ని వర్గాలు స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్నారంటే అందుకు మహనీయుడు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే కారణమన్నారు . రాజ్యాంగానికి లోబడి అందరూ నడుచుకోవాలని ,రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. మన దేశానికి దార్శనికుడు అయినటువంటి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలి అన్నారు



. ఈ కార్యక్రమంలో సిర్గమల్ల రమేష్,దాసరి సాయి కుమార్, పెరుమాల్ల ప్రణయ్ కుమార్,బెల్లపు బాల శివ రాజు, పెరుమాల్ల రాము,గోలి భాను,నిరుడు రవివర్మ,గాలి జీవన్ , పెరుమాల్ల రాజీవ్,బెల్లపు ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళపల్లి గ్రామంలో ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### స్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ.జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో స్కూలు విద్యార్థులకు దాదాపు 148 క్రీడా దుస్తులు పంపిణీ చేశారు అదేవిధంగా మంగళపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 425 మంది నిరుపేదలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పల ట్రస్టు సౌజన్యంతో కామినేని హాస్పిటల్ హైదరాబాద్ ఉప్పల వెంకటేష్ తనయులు డాక్టర్ అఖిల్ అనిల్ సహకారంతో మంగళపల్లి గ్రామంలోనీ యువసేన యూత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని,ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు మరియు స్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు,గ్రామంలో గుడిసె లేని గ్రామంగా తీర్చిదిద్దాలనె సంకల్పంలో గ్రామ యువత ముందుకు రావాలి వారికి నేను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని అన్నారు అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ఇల్లు లేని నిరుపేదలకు పూర్తి ఇల్లు నిర్మాణం,సగంలో ఉన్న ఇళ్లకు ఫినిషింగ్,సీకులు,స్లాబు,దాదాపు 25 ఇండ్ల నిర్మాణానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపీపీ నిర్మల



శ్రీశైలం గౌడ్,సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్,ఆవొపా రాష్ట్ర అధ్యక్షులు శంకర్,డాక్టర్లు ఉప్పల అఖిల్,ఉప్పల అనిల్,ఐశ్వర్య,సుదీప్, తేజస్విని, వల్లభ, తలకొండపల్లి కోఆప్షన్ నెంబర్ ఇమ్రాన్,తలకొండ పల్లి సర్పంచ్ లలిత జ్యోతయ్య,శృతిలయ కల్చర్ అకాడమీ దాసు, వెంకటేష్,కొర్ర కృష్ణ,కిషోర్ నాయక్,గణేష్ గౌడ్, నాగిళ్ల జగన్ డైరెక్టర్ యాదయ్య యువసేన యూత్ యువకులు,మహేందర్,వెంకట్,మహేష్,మధు,వినోద్,మహేష్ మల్లేష్,హరికృష్ణ,శివ,లక్ష్మణ్,నరేందర్ ,రవితేజ శ్రీకాంత్ శ్రీను బాను కార్తీక్ ప్రదీప్ నరేష్ నవీన్ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆమనగల్లో భారత రాజ్యాంగ ఆమోదించిన దినోత్సవం వేడుకలు

### దళిత బహుజన జిల్లా నాయకులు విటాయిపల్లి రమేష్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా రాజ్యాంగ ఆమోదించిన దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో దళిత బహుజన జిల్లా నాయకులు విటాయిపల్లి రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవిద్దాం దాని ఫలాలను ఆస్వాదిద్దాం దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాధ్యతగల పౌరులుగా నడుచుకుందాం కొనియాడారు అందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసార్ ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్ ,శేఖర్ మధు ,కృష్ణ



,రామకృష్ణ.దళిత బహుజన సంఘం జిల్లా నాయకులు విటాయిపల్లి రమేష్ ,ఆమనగల్లు మున్సిపాలిటీ టీఆర్ఎస్ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్,నాయకులు జంతుక కిరణ్ అల్లాజి ,రాజు,రాములు జిత్య నాయక్ శంకరయ్య ,శీను , తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు

### ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం జిల్లెల్ల గ్రామంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ డాక్టర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు గుమ్మకొండ రాజు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగమైన భారత దేశ రాజ్యాంగ ముసాయిదా మీద తొలి సంతకాలు జరిగిన రోజున రాజ్యాంగ నిర్మాతల కృషికి పాదాభివందనం తెలుపుతూ వారి కృషి చేయాలని గుమ్మకొండ రాజు తెలిపారు. ఉన్నత చదువులు చదివిన వ్యక్తి భారతదేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శప్రాయంగా నిలిచిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఈయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు అందరూ బ్రతుకుతున్నారు.అందరం సమానం అనే భావన కు



వచ్చారు.మహిళలకు సమానత్వము కల్పించిన వ్యక్తి విద్య కల్పించిన వ్యక్తి. ప్రతి ఒక్కరికి చట్టాలు ఒకే విధంగా ఉండాలి అని అమలు చేసిన వ్యక్తి.ప్రతి ఒక్కరూ రాజకీయంలో కానీ ఇతర రంగాలలో కానీ ఎదగడానికి అవకాశం ఇచ్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుమ్మకొండ రాజు అన్నారు భారత దేశ ప్రజలకు రాజ్యాంగ ఆమోద దినోత్సవం శుభాకాంక్షలు జై అంబేద్కర్ జై భీమ్ ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గుమ్మకొండ రాజు తెలిపారు

## హైదరాబాద్‌వాసులకు ట్రాఫిక్ కష్టాలు తీరుస్తున్న ఫ్లైఓవర్లు

### కల్వకుంట్ల తారక రామారావు

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : హైదరాబాద్ లోని గచ్చిబౌలి జంక్షన్ వద్ద ఎస్ఆర్‌డిపిలో భాగంగా నిర్మించిన శిల్పా లే-ఔట్ ఫ్లైఓవర్ ను తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తో కలసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఐటీ కారిడార్‌ను ఓఆర్ఆర్‌తో అనుసంధానం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్ ను నిర్మించింది ఎస్ఆర్‌డీపీలో భాగంగా నిర్మించిన ఫ్లైఓవర్లలో ఇది 17వ ప్రాజెక్టు ఈ ఫ్లై ఓవర్ ప్రారంభంతో గచ్చిబౌలి జంక్షన్‌లో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ మధ్య రోడ్ కనెక్టివిటీ మరింత పెరగనున్నది. ఈ కార్యక్రమంలో



ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, సురభి వాణి దేవి, మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : భారత రాజ్యాంగానికి 73 ఏళ్ళు పూర్తికాగా దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన, 1949 నవంబర్ 26న ఆమోదించబడిన భారత రాజ్యాంగానికి 73 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ..బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన టీపీసీసీ మేంబర్- ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య.



## బొమ్మలరామారం మండలంలో బీర్ల అయిలయ్య పర్యటన

యాదాద్రి వార్త మిర్రర్ : బొమ్మలరామారం మండలం కంచల్ తాండ గ్రామంలో మాజీ TRS పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మడోత్ రాజు వాళ్ళ తాత మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశారు. బొమ్మల రామారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముడుపులు ముడితేనే దళిత బంధు ! కోర్టు చెప్పిన మారని సర్కారు తీరు

### బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : దళిత బంధు కావాలంటే ప్రజా ప్రతినిధులకు ముడుపులు చెల్లించాల్సిందే చేతులెత్తేస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు టిఆర్ఎస్ వర్గీలకే యూనిట్లు ప్రజలనుంచి వెల్లువెత్తుతున్న నిరసనలు అని అన్నారు ఉప్పల లింగస్వామి దళిత బంధు అర్హులు పథకం ప్రాసెస్ కోసం జిల్లా అధికారుల దగ్గరికి వెళితే మీ ఎమ్మెల్యే దగ్గరికి మీ మంత్రి దగ్గరికి వెళ్లమని చెప్తున్నారు అని దళిత బంధు లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు ఆన్లైన్లో అప్లై చేసుకుం దామన్న వెబ్ సెట్ లో ఆప్షన్ లేదు దళిత బంధు స్కీం కోసం అష్ట కష్టాలు పడుతున్నారు అరువులు స్కీంపై అవగాహన లేక ప్రజాప్రతినిధులను కలిస్తే ముడుపులు చెల్లిం చమని అడుగుతున్నారు రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితిని అన్నారు



## స్కానింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్ఎల్ఏ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ నందు నూతనంగా నిర్మించిన స్కానింగ్ (టీపా) సెంటర్ ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో బి.ఎన్. రెడ్డి.నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వనస్థలిపురం డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ హాస్పిటల్ సూపరిడెంట్ హరిప్రియ ఆర్.ఎం.ఓ. రాజు రేడియాలజిస్ట్ రాము,ఏ.ఓ. క్రిస్టోఫర్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నందనవనంలో ఓటు హక్కు నమోదు అవగాహన సదస్సు

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : హస్తినాపురం డివిజన్ నందనం కాలనీ ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓటు హక్కు నమోదు అవగాహన సదస్సు కు విశేష స్పందన వచ్చింది ఓటర్ నమోదు కార్యక్రమానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఈనెల 27, 28 వ తేదీ డిసెంబర్ 3,4 వ తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకో వాలని ఈ కార్యక్రమం ప్రతి పోలింగ్ బూత్ లో నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు భవాని రవీందర్ గిరి మనోహర్ అక్షిత తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

## ఎమ్మెల్యే భాస్కరరావు



మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 392 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల, 92 లక్షల, 45 వేల, 472 రూపాయల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మిర్యాలగూడ పట్టణంలోని శనివారము ఏ ఆర్ సి ఫంక్షన్ హాల్ లో స్థానిక శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు మిర్యాలగూడ నియోజక వర్గములోని మిర్యాలగూడ పట్టణానికి చెందిన 83 మంది లబ్ధిదారులకు, మండలానికి చెందిన 81 మందికి, అడవిదేవులపల్లి మండలానికి చెందిన 48 మందికి, వేములపల్లి మండలానికి చెందిన 14 మందికి, మాడ్గులపల్లి మండలానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు ఏఆర్సీ ఫంక్షన్ హాల్ లో, దామరచర్ల మండలానికి చెందిన 144 మంది లబ్ధిదారులకు అక్కడి రైతు వేదిక భవనంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని...దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లి ల భారాన్ని తగ్గిస్తున్నారని ఆయన అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని కేవలం టీఆర్ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్పతుల్లో ప్రసవం, కేసీఆర్ కిట్ మొదలుకొని ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని భాస్కర్ రావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్య, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్లు,ఎంపీటీసీలు, తదితరులు పాల్గొనారు.

# టిఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: కార్పొరేటర్ సునీత రాము యాదవ్



వార్త మిర్రర్, మల్కాజ్ గిరి : టిఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ పేర్కొన్నారు.

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి ఆదేశాల మేరకు శనివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సాయి సుమంగళి ఫంక్షన్ హాల్ లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. డివిజన్ లోని బూత్ ఇన్చార్జిల్ని నియమించడానికి జరిగిన సమావేశంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బూత్ ఇంచార్జి వారికి సంబంధించిన కాలనీలో గల ఒక్క కార్యకర్త 100 ఓటర్లను నమోదు చేయాలని డివిజన్ లో మొత్తమ్ 50 బూతులు ఉన్నాయన్నారు. ప్రతి బూతు స్థాయి నుంచి ప్రతి ఒక్కరి ఓటరు నమోదు చేయాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్,సీనియర్ నాయకులు రామూయాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ పూలమాల వేసి నివాళ్లులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రామూయాదవ్,సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించిన భికుమండ్ల ధనలక్ష్మీ శ్యామ్‌సుందర్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలో వెంకట నర్సింహ గార్డెన్ లోని శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజను (ముఖ్యఅతిథిలు) కృష్ణ మోహన్ గురుస్వామి ఆధ్వర్యంలో బికుమాండ్ల ధనలక్ష్మి శ్యామ్ సుందర్ గార్ల తనయుడు బికుమాండ్ల సిధార్థ స్వామి అయ్యప్ప మహాపడి పూజ ను అంగరంగవైభవంగా నిర్వహించిన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు అయ్యప్ప కొండ ట్రస్ట్ చైర్మన్ ఆమనగల్లు టి. ఆచారి గురుస్వామి పాల్గొన్నారు అయ్యప్ప మహాపడి పూజలో ఘనపతిపూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ, మొదలైన అయ్యప్పస్వామి పూజలను నిర్వహించి శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామికి పడిని వెలిగించారు. అనంతరం అన్న దానం నిర్వహించారు. అయ్యప్పస్వామి నామస్మరణలతో మారు మోగింది అయ్యప్ప మాలాలు ధరించిన స్వాములు, భక్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం భారత రాజ్యాంగ ఆముద దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తెరసా పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1947 ఆగస్ట్ 15న. మన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యా వేత్తలు, న్యాయని పుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందింది. అని గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మరియు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1950 జనవరి 26న అని మన అందరికీ తెలుసు అందుకే ఆ రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకొంటారు అయితే ఆ రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది మాత్రం గణతంత్ర దినోత్స వానికి సరిగ్గా రెండు నెలల ముందు అంటే 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, మహాత్మా గాంధీ కు నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమరయోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు అని గోలి శ్రీనివాస్ రెడ్డి అని పేర్కొన్నారు




# రాజ్యాంగ ఆమోద దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సి పాలిటీ పరిధి భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ తోట గిరి యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ భీమ్ రాం అంబేద్కర్ ఆ మహనీయుడు ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అని తోట గిరి యాదవ్ అన్నారు



# నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం

రంగారెడ్డి వార్తమిర్రర్ : బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన మిర్యాలగూడలో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పై నిప్పులు జరిగాడు, ఈ సమావేశంలో ప్రజా సమస్యలపై ముసాయిదా తీర్మానం చేశారు తెరాసా పార్టీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చి నాల్గోవ సంవత్సరం గడుస్తున్నపటికి కూడా ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేలేకపోయింది అని శ్రీధర్ రెడ్డి అన్నారు..లక్ష రూపాయల రుణ మాఫీ,అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్,కొత్త పెన్షన్ లు,కొత్త రేషన్ కార్డులు,దళిత బంధు , గోల్లకురుమలకు ఇచ్చిన హామీలను ,నిరుద్యోగ భృతి కల్పించకుండా ప్రజలను కెసిఆర్ మోసం చేశాడు అని జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లను వెంటనే పూర్తి చేయాలి అని కంకణాల శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా జాతీయ కార్య వర్గ సభ్యుడు గోలి మసూదన్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లెబోయిన శ్యాంసుందర్ యాదవ్ నూకల నరసింహారెడ్డి సాదినేని శ్రీనివాసరావు బీరెల్లి చంద్రశేఖర్ నిమ్మల రాజశేఖర్ రెడ్డి ఎడ్ల రమేష్ దాసోజు యాదగిరి చారి పాలకూరి రవి గౌడ్ కొండేటి సరిత గోలి ప్రభాకర్ శ్రీదేవిరెడ్డి పాల్గొన్నారు



# రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్: రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో శనివారం నల్గొండ రోడ్ లో గల వై జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రూపుమాపేందుకు కుట్రలు చేస్తుందన్నారు. సమాన హక్కును కాల రాసేందుకు ప్రయత్నిస్తుందని, రాజ్యాంగాన్ని మార్చితే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని వాపోయారు. రాజ్యాంగ పరిరక్షణకు అందరు కృషి చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, ఆకారపు రాములు, ఖాజా మియా పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి పడిపూజ మహొత్సవంలో పాల్గొన అందెల శ్రీరాములు యాదవ్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : రాగన్నగూడ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ మహొత్సవంలో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. కార్తీక మాసం ప్రారంభం నుంచి అయ్యప్ప మాలధరణతో లక్షలాది మంది భక్తులు కఠిన నియమ నిష్టలతో స్వామి వారి సేవలో తరిస్తారని గుర్తు చేశారు. వ్యసనాలకు బానిస కాకుండా ఈ 41రోజుల తరహాలోనే తదుపరి జీవితాన్ని కొనసాగిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించ వచ్చని భక్తులకు శ్రీరాములు సూచించారు. అయ్యప్ప స్వాముల దీక్షాకాలంలో మహిళలు సైతం నియమనిష్టలతో పూజల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనం అన్నారు అందెల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అయ్యప్ప భక్తులు స్వాములు స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో సంవిధాన్ దివస్

మిర్యాలగూడ వార్త మిర్రర్ : భారత రాజ్యాంగం సర్వ సత్తాక, స్వామ్యవాద, లౌకిక,ఘనతంత్ర ప్రజాస్వామ్య దేశంగా రచించ బడిందని అందుకు లోబడే ప్రభుత్వాలు పరిపాలన చేయవలసిన అవసరం ఉందని సామాజిక వేత్త డా. రాజు అన్నారు. ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో శనివారం స్థానిక మిర్యాలగూడలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన నవంబర్ 26, రాజ్యాంగం దివస్ పురస్కరించుకొని అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన ఫలాలు ప్రజలందరికి సమానంగా అంది నపుడే నిజమైన అభివృద్ధి జరుగు తుందని అన్నారు. ప్రజా సెన్స్ వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్,అధ్యాపకులు కామర్స్ శ్రీనివాస్,సాగర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# బి.జే.పి యాదాద్రి జిల్లా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బి.జే.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పట్టణం రాయగిరిలోనే జిపిఆర్ గార్డెన్స్ లో మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ శ్రీ బూర నర్సయ్య గౌడ్ , బి.జే.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కాసం వెంకటేశ్వర్లు , యాదాద్రి భువనగిరి జిల్లా బి.జె.పి అధ్యక్షులు పి.వి శ్యామ్ సుందర్ రావు , బి.జె.పి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేషం జిట్టా బాలకృష్ణ రెడ్డి బందారపు లింగస్వామి పడమటి జగన్మోహన్ రెడ్డి గారు, పడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సహాయం

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం జేపీ నగర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థి గడ్డం నవీన్ కు వరంగల్ మెడికల్ కళాశాల సీటు రావడంతో నిరుపేద విద్యార్థి చదువు పట్ల శ్రద్ధ చూపడంతో తమవంతు సహాయంగా 10 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఐక్యత ఫౌండేషన్ విద్యార్థు లకు పై చదువులకు సహాయసహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు.హసన్,రాజు,గణేష్,భార్గవ చారి, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు



# క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేత

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రానికి చెందిన యువకులకు విద్యార్థులకు శనివారం ఐక్యత ఫౌండేష చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమాకూర్చిన క్రికెట్ కిట్టును ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ వరప్రసాద్ రెడ్డి క్రీడాకారులకు అందించారు. సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి విద్య వైద్యం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు యువతను సంఘటితం చేసి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి కృషి చేస్తున్నారని అన్నారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు విజేందర్ రెడ్డి తంబాల్ యాదవ్ క్రీడాకారులు రమేష్ శ్రీను గౌడ్ మల్లేష్,మురళి కుమార్ పర్వతాలు ఉమేష్ ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్. రమేష్ గౌడు తోపాటు తదితరులున్నారు

# ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారు

## టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని అక్కసు తో ప్రతిపక్షాలు విష ప్రచారాలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు ర్యాకల శ్రీనివాస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ వైపే ఉన్నారని రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదని అన్నారు

# భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

## జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామీణా భివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేశారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికీ 73 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని జెడ్పిటిసి అన్నారు. కడ్తాల్ మండల ప్రజలందరికీ భారత రాజ్యా ంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ మంజుల చంద్రమౌళి సర్పంచులు తులసి రామ్ నాయక్ సులోచన సాయిలు హంస మోతియ్య డైరెక్టర్ నరసింహ గౌడ్ లాయక్ అలీ ఉప సర్పంచ్ రామకృష్ణ రైతు సమితి అధ్యక్షులు నరసింహ వార్డు సభ్యులు శీను నాయకులు నరేష్ అంజి శ్రీను కృష్ణ శ్రీకాంత్ ఇర్షాద్ జగన్ నాయకులు పాల్గొన్నారు



## ఆమనగల్ లో తాలూకా స్థాయి చెస్ టోర్నమెంట్ ప్రారంభించిన సంఘ సేవకులు ప్రజా సేవకుడు పాపిశెట్టి రాము సాయిరాం మెడికల్ షాప్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్ లో బుద్ధ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాలుకా స్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సామాజిక సేవ నాయకులు పాపిశెట్టి రాము,చెస్ క్రీడాకారుడు గోపాల్ రెడ్డి టిఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు విఠాయిపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు క్రిష్ణ నాయక్, బుద్ద చెస్ ఆర్గనైజర్ మీసాల రమేష్, టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జంతుక కిరణ్, టిఆర్ఎస్ నాయకులు.కంబాలపల్లి అల్లాజ వస్పుల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ దేవునూరి ప్రణతి శ్రీనివాస్ హాజరయ్యారు. భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞను గ్రామస్తులతో కలిసి చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. రాజ్యాంగం ముందు అందరూ సమానులే. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని . భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒన్నాల రమేష్, కారోబార్ హరీష్, అంగన్వాడీ టీచర్ విజయ, ఏఈఓ రణధీర్, ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## మేడ్చల్ అర్బన్ బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 26 : బోయినపల్లి లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీకి బీజేపీయే ప్రత్యామ్నాయమని అన్నారు. టీఆర్ఎస్ నేతలపై ఐటి దాడులు జరుగుతుంటే కొంత మంది బట్టే బాజ్ లు బీజేపీ నేతలపై విమర్శలు చేస్తున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి కృషి చేయాలనీ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా జక్కిడి చంద్రారెడ్డి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో శాఖ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుగుల బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా జక్కిడి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు గా ఎర్రోళ్ల లింగస్వామి, ప్రధానకార్యదర్శి గా మహేశ్వరం విగ్నేశ్వర్, సహాయ కార్యదర్శి గా బోయిని నర్సింహ, కోశాధికారి మైలారం రాములు కార్యవర్గ సభ్యులు గా పున్నం రాములు, గుండుమల్ల మల్లేష్ ,నజీర్ ఉప్పర గోని నగేష్,ఏపూరి వెంకటేష్, రుద్రా చంద్రమౌళి, మీనుగు గోపాల్,బద్దుల విజయ్,తదితరులను ఎన్నుకున్నారు

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తాండ గ్రామపంచాయతీ గల గాజులోని భావి తండాకు చెందిన రామావత్ రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నబి రాజును శనివారం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెం బర్ వర ప్రసాద్ రెడ్డి పరామర్శించి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన.5000 రూపాయలను సర్పంచ్ శ్రీను నాయకతో కలిసి వరప్రసాద్ రెడ్డి బాధితునికి అందించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని ఏమాత్రం అధైర్యం చెందకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు కార్యక్రమంలో దేశ నాయక్ ఉప సర్పంచ్ బుజ్జి దేశ్య నాయక్, చందర్, రాజు,సక్రూనాయక్, ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య కొండల్ యాదవ్ రమేష్ నాయక్ తో పాటు తదితరులు ఉన్నారు

# దాతృత్వం చాటుకున్న దివిస్ కంపెనీ ఉద్యోగులు



చౌటుప్పల్ వార్త మిర్రర్: సొంతవారికి సహాయం అందించని ఈ రోజుల్లో కాలు కోల్పోయి ఆ చేతన స్థితిలో ఉండి కుటుంబ పోషణ కష్టంగా ఉంది,అని తెలుసుకున్న దివిస్ఉద్యోగులు ఆ కుటుంబానికి 50 కేజీలు బియ్యం,నిత్యవసర సరుకులు,నగదు సహాయం అందించి, "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న" అని నిరూపించారు. స్థానిక చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన పోలోజు బ్రహ్మాచారి గత సంవత్సరం అనారోగ్య కారణంగా కాలును కోల్పోయారు. అంగవైకల్యంతో కుటుంబ పోషణ భారంగా మిగిలింది.ఈ విషయాన్ని తెలుసుకున్న దివిస్ కంపెనీ ఉద్యోగి నాగేశ్వరరావు అతని సహ ఉద్యోగులు కలిసి ఆకుటుంబాన్ని తమకు చేతనైన సహాయంతో ఆసరాగా నిలిచారు. పోలోజు బ్రహ్మాచారి కుటుంబానికి స్థానిక ఆరోవార్డు కౌన్సిలర్ ఆలేనాగరాజు చేతులమీదుగా నిత్యవసర సరుకులు అందజేశారు. కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి సహాయం అందించిన దివిస్ కంపెనీ ఉద్యోగులను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జె రామకృష్ణ,నెల్లి కృష్ణం నాయుడు, ఆర్ భాస్కరరావు,సురకంటి బాలిరెడ్డి, బి.గోపి, కే.రమేష్, దుర్గారావు,ఆర్ భుజంగరావు, రాచకొండ శ్రీనివాస్ చారి,తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## బోదుల స్వామి



చౌటుప్పల్ వార్త మిర్రర్: భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆయశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజలు రాజ్యాంగం వల్ల లబ్ధి పొందుతున్నారన్నారు, అంబేద్కర్ సేవలు మరువరాని సేవలు అని అన్నారు, అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి ఎంతోమందికి నిదర్శనం అన్నారు, ఈ కార్యక్రమంలో పట్టణ అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బొదుల స్వామి,ఆరుట్ల యదయ్య, ఉదరి యదయ్య, ఆరుట్ల లింగస్వామి, బోదుల నరేష్, బోదుల శ్యామ్, బోదుల లింగస్వామి, గణేష్, సాయి, కిరణ్, మురళి, ఆరుట్ల కిరణ్, ఉదరి నరేష్, మహేష్ ,ఉదరి గణేష్, బోదుల రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు,

## దేశాన్ని ఒకే తాటిపై నడిపించే అతిపెద్ద ప్రజాస్వామ్యం రాజ్యాంగం మనది: కప్పాటి పాండురంగారెడ్డి




రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : భారత రాజ్యాంగం కృషిలో డా బి ఆర్ అంబేద్కర్ గారి కృషి మరువలేనిది .నవంబర్ 26 అంటేనే ఈ తేదీకి చాలా ప్రత్యేకత ఉంది బ్రిటీష్ బానిస సంకెళ్లను తెంచుకుని స్వతంత్ర్య భారతావనిగా స్వేచ్ఛ పొందిన తర్వాత భారత దేశం తన భవిష్యత్ తలరాతను రాసుకున్న రోజు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారతీయులకు పాలన చేతకాదన్న ఇంగ్లీషోళ్ల వెటకారాలను తుంగలో తొక్కి సమున్నతంగా రాజ్యాంగం రాసుకుని ఆమోదించుకున్న రోజు. సరిగ్గా 73 ఏళ్ల క్రితం 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించు కున్నాం. అది జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చింది రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజుకు అంత ప్రాధాన్యత ఎందుకంటే అదే మన భారత దేశాన్ని ఇలా 73ఏళ్లపాటు కాపాడుతూ వచ్చిందిని ఒక దేశ పథాన్ని నిర్దేశించింది మరి ఆ రాజ్యాంగ రచన అంత సులభంగా జరగలేదు. దీని కోసం అంబేద్కర్ సారథ్యంలోని రాజ్యాంగ రచన కమిటీ ఎంతగానో శ్రమించింది. ప్రత్యేకించి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మరియు కమిటీ సభ్యులు ఈ రాజ్యాంగ రచనలో చేసిన కృషి అసమాన్యం అనితర సాధ్యం. అంబేద్కర్ . అసమాన విద్యావంతుడు. రాజనీతి కోవిదుడు న్యాయ శాస్త్ర దిట్ట గొప్ప ఆర్థికవేత్త కోట్ల మంది అణగారిన వర్గాల సాధికార కాంక్షకు ప్రతి రూపం దేశ సార్వభౌమాధిపత్యానికి సమ గ్రతకు ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి అహరహం పరితపించారు అంబేద్కర్ సారథ్యంలో రూపుదిద్దుకున్న మహోన్నత రాజ్యాంగం మనల్ని ఏడు దశాబ్దాలుగా నడిపిస్తోందని పేర్కొన్నారు భారత రాజ్యాంగ రచనకు ఎన్నికైన రాజ్యాంగ పరిషత్ వివిధ అంశాల పరిశీలనకు 22 కమిటీలను 7ఉప కమిటీలను ఏర్పాటుచేసింది అత్యంత ముఖ్యమైన ముసాయిదా (డ్రాఫ్టింగ్) కమిటీని 1947, ఆగస్టు 29న డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షుడిగా ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేశారు భిన్న భౌగోళిక పరిస్థితులు జాతులు మతాలతో వైవిధ్యంగా ఉన్న దేశానికి చక్కటి దిశానిర్దేశం చేయడానికి ఎలాంటి రాజ్యాంగం కావాలనే విషయంపై అంబేద్కర్‌కు స్పష్టత ఉందని స్వయంగా గాంధీజీ నమ్మేవారు. ఆ నమ్మకాన్ని అంబేద్కర్ నిలబెట్టారని చెప్పడానికి ఈనాటి సముజ్జ్వల భారతమే ఉదాహరణ అని వారు పేర్కొన్నార పేద బడుగు బలహీన వర్గాలు ఆశ జ్యోతి అంబేద్కర్ అని వారి ఆశయాలను యువత ఆదర్శంగా తెలుసుకొని ప్రతి ఒక్కరు ముందుకు తీసుపోవలని పాండురంగా రెడ్డి పిలుపునిచ్చారు



## కీసరలో ఘనంగా రమేష్ గుప్తా జన్మదిన వేడుకలు

కీసర,వార్త మిర్రర్,నవంబర్26: శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం కీసరగుట్ట అధ్యక్షులు,వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అన్నదాన కమిటీ సభ్యులు బెల్దె రమేష్ గుప్త జన్మదిన వేడుకలు కీసర లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి మిత్ర మండలి సభ్యులు రమేష్ గుప్తాను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో రెబెల్లి శ్రీనివాస్ గుప్త రామిని తిరుమలేష్ గుప్త నంగునూరి అశోక్ గుప్త రాయల శ్రవణ్ గుప్త చెన్న చక్రపాణి గుప్త గోలి సుధాకర్ గుప్త జూపూడి ప్రసాద్ గుప్త సముద్రాల హరనాథ్ గుప్త పాల్గొన్నారు

## దేవరకొండలో గృహిణి ఫ్యానుకు ఊరి వేసుకోని ఆత్మహత్యా



దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్ దగ్గర నివాసం ఉంటున్న డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన జర్పుల సరిత (30) శనివారం సాయంత్రం ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జర్పుల సరిత భర్త లక్ష్మీపతి ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. గత రెండు మూడు రోజులుగా ఇంట్లో సరితా లక్ష్మీపతిలు గొడవలకు పడుతున్నారని సమీప కాలనీవాసులు తెలిపారు. శనివారం సైతం లక్ష్మీపతి సరితలు గొడవపడ్డారని పిల్లలని పక్క ఇంట్లో ఉండమని సరిత చెప్పినట్లు పిల్లలు చెప్తున్నారు .భర్త ఇంట్లో ఉండగానే బెడ్ రూమ్ లో కెళ్ళి గడియా పెట్టుకొని ఫ్యానుకు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దేవరకొండ ఎస్సై బాలకృష్ణ సతీష్ సంఘటన చేరుకొని ఉరివేసుకున్న సరితను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రభుత్వ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి పాల్గొని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ రచన గురించి వివరించారు ఈ కార్యక్రమంలో లక్ష్మి నరసింహ మాధవి,ఉప్పల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారికి అన్న ప్రసన్న

దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వెంకట్ -సంతోష దంపతుల కుమార్తె ఆద్య కు అన్నప్రసన్నా కార్యక్రమంలో మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ పాల్గొని అన్న ప్రసన్నా చేశారు.ఈకార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి హరిత రెడ్డి,వార్డు సభ్యులు విజయ గణేష్ నాయక్, ఉపాద్యాయులు అల్వాలరెడ్డి, అంగన్వాడీ టీచర్ కమలమ్మ, ఆయా కలమ్మ,ఆశ కార్యకర్త ధనమ్మ, గ్రామస్థులు మల్లేష్, రాఘవేందర్, కిరణ్, మహేష్,పెంటయ్య,వెంకటయ్య, మల్లయ్య, సతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా.. ఆర్థిక భరోసా గా సీఎం సహాయనిధి

### పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం

### సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ : అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన 55మంది సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.22.55లక్షల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు.ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎనో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినిమ్షెగపర్చుకొవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ



నల్లగసు జాన్ యాదవ్, జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను,కుంభం శ్రీశేలం గౌడ్,పల్స వెంకటయ్య, టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,ముడవత్ జయప్రకాష్ నారాయణ,గుండాల శ్రీను, దూడ బావోజి, వెంకటయ్య, గొంగికార్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## బూతులలో ఓటరు నమోదుకు శ్రీకారం చుట్టిన 25 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షుడు సులువ చంద్రశేఖర్




వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 27 : హుజూర్ నగర్ పట్టణంలోని సీతారాం నగర్ 214, 215 పోలింగ్ బూతులలో 18 సంవత్సరములు నిండిన యువ ఓటర్లను మరియు ఓట్లు లేని వారికి ఆన్లైన్ లో ఓటర్ నమోదు చేసి స్థానిక బిఎల్ఓ లకు 25 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షుడు సులువ చంద్రశేఖర్ అందజేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డులలోని బూతులలో ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకొని వారిని గుర్తించి వారి యొక్క వివరాలను పొందుపరుస్తూ ఆన్లైన్లో కూడా అప్లై చేసి బిఎల్వోలకు అందజేయడం జరిగిందని సీతారాం నగర్ ప్రాంతంలో ఓటర్లు నమోదు ఇంకా నమోదు చేసుకుని వారు ఎవరైనా ఉంటే వివరాలను తనకు తెలపాలని లేదా వారే స్వచ్ఛందంగా ఓటు నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.



## విద్యర్థిని, విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసినా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు,సర్పంచ్ శ్రీనునాయక్

దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ స్థానిక ప్రాథమిక పాఠశాల లో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు,సర్పంచ్ శ్రీను నాయక్ విద్యర్థిని, విద్యార్థులకు పాఠాశాల యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు,కంపచెట్లను జెసిబి తో తొలగించరూ.రోడ్ పై ఉన్న చిన్న గుంతలను మట్టితో పుడ్చారు. మర్రిచెట్టు తండా ను దేవరకొండ నియోజకవర్గం లో అభివృద్ధి చేయడం లో ముందుటనని నేను అహర్నిశలు కృషచేస్తానన్నారు.



## మైనంపల్లి లో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో 73 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రామంలో స్థానిక మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రవేసిక ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్.పంచాయతీ కార్యదర్శి హరిత రెడ్డి. వార్డు సభ్యులు విజయ గణేష్ నాయక్.ఉపాద్యాయులు అల్వాల్ రెడ్డి అంగన్వాడీ టీచర్ కమలమ్మ. ఆయా కలమ్మ.ఆశ కార్యకర్త ధనమ్మ. గ్రామస్థులు మల్లేష్.రాఘవేందర్. కిరణ్.మహేష్..నాగరాజు పెంటయ్య.వెంకటయ్య. మల్లయ్య. సతయ్య.విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి గుత్తి బాలస్వామి మాట్లాడుతూ డాక్టర్ భీమ్ రా%శీ% అంబేద్కర్ మనకోసం సృష్టించిన ఆయుధం రాజ్యాంగం అని కొనియాడారు



## కలిషిత త్రాగునీరు సమస్యను వెంటనే పరిష్కరిస్తా కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ

చింతల్, వార్త మిర్రర్ నవంబర్ 26 : 128 చింతల్ డివిజన్ రోడమేస్త్రి నగర్ ఏ లో త్రాగు నీటిలో డ్రైనేజీ నీరు కలిసి త్రాగే నీరు కలిషితం అవుతుందని స్థానిక నాయుకుల ద్వారా తెలిసి హెచ్ఎం డబ్ల్యూఎస్ జిఎం శ్రీధర్ రెడ్డి, డీజీఎం అప్పల నాయుడు, మేనేజర్ రమ్య భారతి తో కలిసి సమస్యత్మక ప్రాంతానికి వెళ్లి గల్లీ గల్లీ తిరుగుతూ అధికారులకు సమస్య ను వివరించారు ఖాజా పాన్ షాప్ వెనుకాల వీదులు రెండు కొత్త లైన్లు వెంటనే వెయ్యాలి అని వారికీ సూచించారు అప్పటివరకు తాత్కాలికంగా ట్యాంకర్లు పంపియాలని అన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సాజిద్,నిజాం,అజర్, సర్వర్,బురాన్,అసిఫ్,ఇలియాస్, రాజీ,ఫాహత్,అలీమ్,నాదీమ్, జావీద్, జిలాని, అన్వార్, ఖాజా,సాజిద్,గౌసియా బేగం,నాజ్బున్ బేగం, అజిజ్,జఫర్,అజర్,ముస్తఫా, షన్ను బేగం, అతీయ బేగం, అంజాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని భావితరాలకు తెలియజెప్పాలి

### మన హక్కులు మనం పొంది సగర్వంగా జీవిస్తున్నాం అంటే అది రాజ్యాంగం ద్వారానే సాధ్యమైనది సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్



వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 27 : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగినది. మహాత్మా గాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల చిత్రపటాలకు సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ పూలమాలవేసి దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్ద రాజ్యాంగమని అది రచించిన గొప్ప మహానుభావుడని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అని, మరెందరో మహానుభావులు రాజ్యాంగ నిర్మాణంలో సేవలు అందించారన్నారు దేశానికి ప్రభుత్వమనేది సర్వసాధారణమని ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగం అనునది అతి ముఖ్యమైందని ప్రభుత్వం అనునది శరీరమైతే, రాజ్యాంగం అనునది ఆత్మ లాంటిది. ప్రభుత్వాలకు దిశా నిర్దేశాలు చూపించేదే ఈ రాజ్యాంగం, పౌరులకు హక్కులు, స్వేచ్ఛా, సమానత్వం కల్పించబడినది, ఈరోజున మనం ప్రశాంతంగా, సగర్వంగా జీవిస్తున్నాం అంటే రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప వరం అన్నారు, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని, భావితరాలకు తెలియజెప్పాలని అన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది, ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం వుండాలి. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించడం జరిగింది, మరియు అమలు చేయడం జరుగుతుంది. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించింది. రాజ్యాంగం పీఠిక ప్రజల రోజువారీ జీవితంలో భాగంగా మార్చుకోవాలని ఆకాంక్షించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం అంకిత భావంతో విధులు నిర్వహిస్తామని డి.ఎస్.పి రవి ప్రతిజ్ఞ చేయించారు సిబ్బంది రవి డి ఎస్ పి ని అనుసరిస్తూ ప్రతిజ్ఞ చేశారు. డి ఎస్ పి లు నాగభూషణం రవి ఏ ఓ సురేష్ బాబు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ నరసింహ సి ఐ లు సోమనారాయణ సింగ్ రాజశేఖర్ రాజేష్ నాగార్జున సిసిఎస్ ఇన్స్పెక్టర్ గౌరీ నాయుడు ఆర్ ఐ గోవిందరావు ఎస్ ఐ లు ఆర్ ఎస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## కోలపూడి లలితమ్మ పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన ఎంపీ ఉత్తమ్ కుమార్రెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 27 : హుజూర్ నగర్ పట్టణంలో 14వ వార్డులోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలపూడి కాంతయ్య సతీమణి కోలపూడి లలితమ్మ శుక్రవారం అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ టీపీసీసీ అధ్యక్షులు నలగొండ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం ఆమె పార్థివ దేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ పిసిసి సభ్యులు అల్లం ప్రభాకర్ రెడ్డి వార్డు అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ లచ్చుమల్ల నాగేశ్వరరావు కోల్లపూడి డేవిడ్ పెద్దారపు రామకృష్ణ దుగ్గి సైదులు కంకణాల పుల్లయ్య బెంజిమెన్ ఎడవల్లి వీరబాబు గొట్టముక్కల రాములు శివనేని అబ్రహం లచ్చుమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు




# సమస్యల పరిష్కార దిశగా వంగ మధుసూదన్రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈ రోజు ఉదయం చంపాపేట్ డివిజన్ పరిధిలో శ్రీనిధి కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జలమండలి జిహెచ్ఎంసి శానిటేషన్ వివిధ డిపార్ట్మెంట్ల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న -బిజెపి ఎల్బీనగర్ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా కాలనీలో నూతన డ్రైనేజీ పైప్ లైన్ వేయాలని కొన్ని చోట్ల సీసీ రోడ్లు వేయాలని, పలు ఇతర సమస్యలను స్థానిక ప్రజలు కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకువచ్చారు సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ డ్రైనేజీ పైప్ లైన్ మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు అనంతరం స్థానికంగా ఉన్న పార్కును సందర్శించి పార్కు అభివృద్ధిలో భాగంగా వృద్ధులు మహిళలు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయడం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడ , టైల్స్ మరియు పెయింటింగ్ వేయడం పార్క్ సుందరీకరణలో భాగంగా వివిధ రకాల చెట్లను నాటాలనే పలు అంశాలపై కార్పొరేటర్ అధికారులతో చర్చించారు కాలనీ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు ప్రతి కాలనీ అభివృద్ధే ధ్యేయం అన్నారు.కాలనీ సమస్యల గురించి కార్పొరేటర్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనిధి కాలనీ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి,కాలనీ వాసులు జనార్ధన్ రెడ్డి రామకృష్ణ,దయాకర్ రెడ్డి,సురేష్ ధర్మవీర్ రెడ్డి జిహెచ్ఎంసి



అధికారులు ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి వర్కి ఇన్స్పెక్టర్ రాజేందర్,జవాన్ నరసింహ ఎస్.ఎఫ్.ఏ.చంద్రశేఖర్ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి,లింగాల దశరథ గౌడ్ శ్రీధర్ గౌడ్ వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతీ గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనే పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు

### గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### అంతిమ సంస్కారాల కోసం ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలను నిర్మాణం : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 27 : మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైకుంఠధామం ప్రహరీ గోడ నిర్మాణ శంకుస్థాపన కు శనివారం విచ్చేసిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు అనంతరం వైకుంఠధామం ప్రహరీ గోడ ప్రారంభోత్సవం కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత పల్లెలన్నీ క్రమక్రమంగా ప్రగతి పథంలో పయనిస్తున్నాయని అన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన అన్నారు.గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు వీలుగా చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను మంజూరు చేయడంతో పాటు డంపింగ్ యార్డులను ప్రభుత్వం ఏర్పాటు



చేస్తున్నదని అన్నారు. గ్రామస్తులకు మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన జలాలను సంఫరా చేస్తున్నదన్నారు అని ఆయన తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన తెలిపారు..




## కేవీకే లో ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

హుజూర్ నగర్ నవంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండలం పరిధిలో గడ్డిపల్లి కె.వి. కె లో జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుక లను కేవీకే లో ఘనంగా నిర్వహించినట్లు ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి. లవ కుమార్ తెలియజేసారు. శనివారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్రృమంలో ముఖ్య అతిథిగా పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డా: బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి వందన సమర్పణ చేశారు. తదుపరి కెవికె లో శిక్షణ పొందుతున్న యువత మరియు విద్యార్థుల నుద్దేశించి డా: బాబా సాహెబ్ అంబేద్కర్ చేతి తో రాసి రూపొందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద దని దీనికి ప్రతి ఒక్కరూ కట్టు బడి ఉండాలని అన్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న రణపంగా రాజేష్, శ్రవణ్ లు మాట్లాడుతూ డా బాబా సాహెబ్ అంబేద్కర్ అతి నిరుపేద కుటుంబంలో పుట్టి రాజ్యాంగాన్ని రచించి దేశంలో ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ. కిరణ్, డి. ఆదర్శ్, డి. నరేష్, ఏ. నరేష్, డా టి. మాధురి, ఎన్. సుగంధి ల తో పాటు దివ్య, హర్షిని శిక్షణ పొందుతున్న యువత, విద్యార్దిని విద్యార్థులు పాల్గొన్నారు .




## ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ నూతన కమిటీ ఎన్నిక

పరకాల : వార్త మిర్రర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షులుగా బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శిగా ఎండి . అక్రమ్ పట్టణ ఉపాధ్యక్షులుగా బండి శివ ను ఎన్నుకున్నట్లు కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ. విద్య రంగ సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు నడుస్తున్నాం తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది. విద్యా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అవలంబిస్తుంది. పూర్తిగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యార్థులం ఉద్యమాలు తీవ్రం చేస్తామని కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నూతన పట్టిన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

పరకాల : వార్త మిర్రర్ : విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ. పరకాల పట్టణంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరకాల పట్టణంలో ఉన్న ఎస్ ఎం హెచ్ హాస్టల్ కు సొంత భవనం లేక పోవడంతో విద్యార్థులు నేలపైనే పడుకుంటున్నారు. ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ బాయ్స్ హాస్టల్ సొంత భవనం లేక పోవడంతో వేరే మండలాలకు తరలిస్తున్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకుడు బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.



## భారత ప్రజాస్వామ్య దశా దిశకు
## మూల స్థంభం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 ఆమోదించబడిన రోజు సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సత్యం, చంద్రశేఖర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మస్న గిరి, జమ్ముల భాస్కర్, జంతుక రాజు, రమేష్ గౌడ్,మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడాలి
### ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

పరకాల : వార్త మిర్రర్ : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హనుమకొండ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ గారు రాయడం వల్లే సమాన అవకాశాలు వాటాలు దక్కుతున్నాయని అన్నారు. అంబేద్కర్ గారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు మచ్చ పవన్ కళ్యాణ్, జిల్లా నాయకులు ప్రశాంత్ గౌడ్ , మహేష్, బన్నీ, వరుణ్ ,శ్రీకృష్ణ, సాయి, వెంకటేష్ ,సాగర్ ,అమ్రాన్ , దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం బొందలగడ్డ సుందరికారణ
## పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 26 : శనివారం 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల ముస్లిం స్మశానవాటికలో జరుగుతున్న వెయిటింగ్ హాల్ మరియు ప్రార్థన గది నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కోటి యాభై లక్షల నిధులతో జరుగుతున్న ముస్లి బొందలగడ్డ అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు మరియు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఏఈ సుభాష్, వర్క్ ఇస్పెక్టర్ రవికుమార్, షౌకత్ అలీ మున్నా, సమ్మద్, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, మౌలానా, గౌస్, అర్వరవి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజాపూర్ మండల కేంద్రంలో
## భారత రాజ్యాంగ 73వ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల్ అంబేత్కర్ సంఘము ఆధ్వర్యంలో మండలంలోని అంబేత్కర్ చౌరస్థలో 73 వ భారత రాజ్యంగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు హన్మగళ్ల నర్సింలు , MRPS మండల్ అధ్యక్షులు నరిగే యాదయ్య , బిమాగాళ్ల నర్సింలు ,విజయ్ కుమార్ ,పల్లె నాగరాజు, విజయ రాథోడ్, ఉప సర్పంచ్ రాజు, నరసింహ నాయక్,బాయిండ్ల నర్సింలు వార్డు మెంబర్ పల్లె నర్సింలు, పల్లె రవి, నరసింహ నాయక్,అంబేత్కర్ సంఘము అధ్యక్షుడు వస్పుల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి హన్మగళ్ల బాల్ రాజ్ , విజయ్ నాయక్,శ్రీశైలంతిరుమలాపూర్ నర్సింహ, నాయక్, మల్లేష్, పల్లె శ్రీను, లక్ష్మయ్య,బాలయ్య, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

# కోలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్,వార్త మిర్రర్ నవంబర్ 26 : శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీ 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని రాంలీలా మైదానంలో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ఎస్. సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధి విగ్రహ దాత సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు విశిష్ట అతిథిగా మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు, అనంతరం అంబేద్కర్ విగ్రహ దాత సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆయశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజలు రాజ్యాంగం వల్ల లబ్ధి పొందుతున్నారన్నారు, అంబేద్కర్ సేవలు మరువరాని సేవలు అని అన్నారు, అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి ఎంతోమందికి నిదర్శనం అన్నారు, ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, పీఏసీ మాజీ చైర్మన్ బెంబిడి మల్లారెడ్డి , టీపీసీసీ సెక్రటరీ సువరి శ్రీనివాస్, ఏ బ్లాక్ సెక్రటరీ ఎస్.బాలయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, ఐఎన్ టియుసి నాయకులు శ్రీనివాస చర్య, డివిజన్ నాయకులు శ్రీధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వీరేష్ గుప్తా, అసోసియేషన్ అధ్యక్షులు కాటం దేవయ్య , జగదిరిగుట్ట కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, గిరిజన శక్తి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ మహిళ నాయకురాలు బానోతు జోష్న లాల్ సింగ్ నాయక్,జగదిరిగుట్ట కాంగ్రెస్ నాయకులు వన్నీరు గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు , కాంగ్రెస్ మహిళా సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు మరియు ఎస్సీ అసోసియేషన్ సభ్యులు, దళిత సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం
## చేసుకోండి : రాజాపూర్ తహసిల్దార్ రాంబాయి

వార్త మిర్రర్ జడ్చర్ల : ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని మండలవాసులు సద్వినియోగం చేసుకోవాలని రాజాపూర్ తహసిల్దార్ రాంభాయి పిలుపునిచ్చారు. శనివారం ఈ మేరకు రాజాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 81 మంది కొత్త ఓటర్లు దరఖాస్తు చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాంబాయి మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశాల మేరకు ఈనెల 26, 27 తేదీలతో పాటు, డిసెంబర్ 3 ,4 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నాలుగు రోజులలో నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి బూతు స్థాయి అధికారి సంబంధిత పోలింగ్ కేంద్రంలో ఉంటారని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి యువతీ, యువకులు గరుడ ఆప్ లేదా ఫారం -6 ద్వారా ఓటరు గా నమోదు చేసుకోవాలని తెలిపారు.



## నియోజకవర్గ ప్రజల సమస్యలు
## పరిష్కారమే నా ధ్యేయం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 26 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుదుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శనివారం శంభీపూర్ లోని కార్యాలయంలో సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యల కోసం ఎల్లవేళల ముందు ఉంటానని అని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## గ్రేటర్ హైదరాబాద్ విద్యార్థులకు గుడ్ న్యూస్

హైదరాబాద్, వార్త మిర్రర్, నవంబర్ 26 : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని విద్యార్థులకు టిఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది మెట్రో కాంబినేషన్ టికెట్ ధరను రూ.20 నుండి రూ.10 కి తగ్గిస్తూ టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.అయితే విద్యార్థుల సౌకర్యార్థం కోసం తగ్గించడం జరిగిందన్నారు.సిటీ బస్సు పాస్ కలిగిన విద్యార్థులు మెట్రో బస్సు సర్వీసుల్లో ప్రయాణించాలంటే ఇది ఉపయోగించు కోవచ్చని స్పష్టం చేశారు.

## సూరారం కాలనీ, దయనందనగర్
## సమస్యలపై పాదయాత్ర చేసిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



సూరారం, వార్త మిర్రర్ నవంబర్ 26 : సూరారం డివిజన్ పరిధి పాదయాత్ర లో బాగంగా శనివారం ఉదయం సూరారం కాలనీ, దయనందనగర్ లో నూతనంగా వేస్తున్నా సిమెంట్ రోడ్ల పనులను పరిశీలించారు, అలాగే మిగిలి ఉన్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సమస్యలపై కాలనీ లో ప్రతి గల్లీ తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు, సూచనల చేశారు, మరియు చిన్న చిన్న పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు ,త్వరలోనే జరగబోయే పనులను ప్రారంభ మౌతయని తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ నూతన సిమెంట్ రోడ్లను వేసుకున్నాము అన్నారు. అలాగే యు జి డి లైన్ లు, మంచినీటి పైప్ లైన్ లను వేయించుకున్నాము అని సురేష్ రెడ్డి అన్నారు. పాదయాత్ర లో కాలనీ నాయకులు, సుందర్ నగర్ అధ్యక్షుడు ఇన్నారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, మున్సిపల్ అధికారులు , వాటర్ వర్క్స్ అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు సురేష్ రెడ్డి వెంట ఉన్నారు.

## యాదాద్రి కౌన్సిలర్లు కాంగ్రెస్ వైపే
## టిఆర్ఎస్‌లో చేరుతున్నారని అసత్య ప్రచారం
### బిర్ల . అయిలన్న వెంటే మా ప్రయాణం కౌన్సిలర్ల ప్రకటన



యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట కాంగ్రెస యాదాద్రి కౌన్సిలర్లు టీఆరెస్ పార్టీ లో చేరారని వస్తున్న వార్తలను కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బిట్టు సరోజాలు తీవ్రంగా ఖండించారు. యాద గిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని తమ వార్డులకు నిధులు ఇస్తామని ఎమ్మెల్యే ఇంటికి తీసుకువెళ్లి మా మొబైల్ ఫోన్లను లాక్కొని స్విచ్ ఆఫ్ చేశారని చెప్పారు. బలవం తంగా మా మెడలో టిఆర్ఎస్ కండువాలు వేసి ఫోటోలు దింపి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తమను అప్రతిష్ఠ పాలు చేశారని మండిపడ్డారు. తాము టిఆర్ఎస్ పార్టీలో లేమని కాంగ్రెస్ పార్టీలోనే ఉంటామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి టిసిసి సభ్యులు బీర్ల ఐలయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తామని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేస్తామని వెల్లడించారు ఐలయ్య వెంటే తమ ప్రయాణం కొనసాగుతుందని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే తమ ముందు ఉన్న లక్ష్యం అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో జరిగిన వివరాలను ఐలయ్య దృష్టికి తీసుకువెళ్లడానికి ఆయనతో భేటీ అయినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కానుగు మండల అధ్యక్షులు బాలరాజు, జిల్లా నాయకులు ఆరె యాదగిరి, యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## భూపాలపల్లిలో
## బిసి ఎమ్మెల్యేని గెలిపించుకుందాం
### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్‌గౌడ్



భూపాలపల్లి : వార్త మిర్రర్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలోని బీసీలంతా కలిసికట్టుగా పనిచేసి బీసీ అభ్యర్థిని గెలిపించుకుందామని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కోరారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రతి రోజు బీసీ గళం విప్పి, బీసీల హక్కులకై పోరాటం చేస్తున్న కొంత మంది నాయకులు ఎన్నికలు వచ్చే సరికి బీసీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా అగ్ర కుల అభ్యర్థులకు మద్దతిస్తున్నారని, మొన్న జరిగిన మునుగోడు ఉప ఎన్నికనే దీనికి ఉదాహరణ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా చేయటం వల్ల బీసీలు చట్టసభల్లోకి అడుగుపెట్టలేకపోతున్నారని, దీంతో బీసీల బతుకులు మారటం లేదన్నారు. ఇప్పటికైనా బీసీలు వాస్తవాలు గ్రహించి మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఖచ్చితంగా బీసీ రాజ్యాధి కారం కోసం ఉద్యమించాలని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలను విస్మరిస్తున్నాయని, ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలందరిని ఏకం చేసి బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.





## శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల మొదటి
## సంవత్సర విద్యార్థులకు స్వాగత వేడుక

చౌటుప్పల్ వార్త మిర్రర్: శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల చౌటుప్పల్ లో డిగ్రీ రెండవ, మూడవ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి మొదటి సంవత్సర విద్యార్థులకు జయశ్రీ గార్డెన్ లో ఫ్రెషర్స్ పార్టీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా కళాశాల చైర్మెన్ బండారు మయూర్ రెడ్డిగారు, కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి , ప్రిన్సిపాల్ చెన్నగోని. ఆంజనేయులు , అధ్యపకబృందం, మరియు విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు.. ఈ ఫ్రెషర్స్ పార్టీని ఉద్దేశించి. కళాశాల కరస్పాండెంట్ విద్యార్థులని బాగా చదువుకోవాలని, ఆటల్లో బాగా రాణించాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని మంచి భవిష్యత్తు ఏర్పరుచుకోవాలని విద్యార్థులు అంత క్రమశిక్షణ తో ముందుకు వెళ్లాలని తెలియజేసారు. అలాగే ప్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో విద్యార్థులు వారి డాన్సులతో, పాటలతో, ఉపన్యాసాలతో అందరిని అలరించారు....

## జిల్లా బీసీ వెల్ఫేర్ కమిటీ డైరెక్టర్ గా కృష్ణ



రంగారెడ్డి, వార్త మిర్రర్, నవంబర్ 26 : రంగారెడ్డి జిల్లా బీసీ వెల్ఫేర్ కమిటీ డైరెక్టర్ గా భూపేష్ గుప్తానగర్ కు చెందిన దేరంగుల కృష్ణ నియమితులయ్యారు.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు బడుగులకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



## ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 26/11 : తెలకపల్లి మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో శనివారం 73వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఎస్పీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ప్రదర్శనలు చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని దేశాల కంటే చాలా గొప్పది అన్నారు, ఈరోజు కుట్రపూరితంగా రాజ్యాంగాన్ని మార్చే పనిలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నాయని ధ్వజమెత్తారు. భారతదేశంలో ఎక్కువ జనాభా కలిగిన బీసీలకి ఎప్పుడూ అన్యాయమే జరుగుతుందని, వారికి కూడా న్యాయం జరిగేలా జనాభా ఆధారంగా బీసీలకు 52% రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో తెలకపల్లి టౌన్ ఉపాధ్యక్షులు సందీప్, శివ, సురేష్, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ మండల సంపత్, అనిల్, శ్రీకాంత్, ఆంజనేయులు, మనీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్. బి.ఆర్.అంబెడ్కర్ ఆశయాలను కొనసాగించాలి: జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్

జగద్గిరిగుట్ట, వార్త మిర్రర్ నవంబర్ 26 : డాక్టర్. బి.ఆర్.అంబెడ్కర్ ఆశయాలను కొనసాగించాలి అని కార్పొరేటర్ జగన్ అన్నారు , శనివారం డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్.బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్.అంబెడ్కర్ ఆరోజు భారత రాజ్యాంగం 2 ఏండ్ల 11 నెలల 18 రోజులు కష్టపడి రాసి 26వ నవంబర్ 1948 లో అందజేయడం వలన ఈ రోజు మనం ప్రాథమిక హక్కులు పొందుతున్నామని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం పై వినయ విధేయత కలిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామారావు ఆధ్వర్యంలో అంగన్ వాడి స్కూల్ పిల్లలకు కుర్చీలను అంగన్ వాడి టీచర్ ఎర్ర విజయ లక్ష్మి సమక్షంలో కార్పొరేటర్ జగన్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం లో పాల్గొన్న శ్రీ సాయి విద్యానికేతను పాఠశాల పిల్లలకు భారత రాజ్యాంగం పై పలు విషయాలను తెలియజేస్తూ పాఠశాల వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం సలహాదారులు ఎర్ర యాకన్న, టియుడబ్ల్యూజె ( ఐజేయు ) కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు శ్రీనివాస్, అంజయ్య, బాలక్రిష్ణ, మాజీ అధ్యక్షుడు నర్సయ్య, అధ్యక్షుడు పరుశరాములు, ప్రధాన కార్యదర్శి ఇస్తారి, కోశాధికారి మాణిక్యం, కార్యదర్శి రాంబాబు, ప్రచార కార్యదర్శి అనిల్, సభ్యులు మురళి, చంద్రమౌళి, తెరాస నాయకులు



వెంకటేష్, తెరాస డివిజన్ దళిత గిరిజన విభాగం అధ్యక్షుడు దాసు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీ కృష్ణ, పే బ్యాక్ సొసైటీ అధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి శ్యామ్సన్, స్వేరో సర్కిల్ సొసైటీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర వీరన్న, టియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి శేషారెడ్డి, జేఎన్ టియు సిద్దార్థ, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మాణిక్య చారి, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 26 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ స్ప్రింగ్ వాలీలో నిర్వహించిన అయ్యప స్వామి పడిపూజ మహోత్సవంలో శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్ మరియు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకులను పరామర్శించి.. ధైర్యాన్నిచ్చిన ఎమ్మెల్యే

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 26 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డికి ఇటీవలే బైపాస్ సర్జరీ కావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ ఫేస్-3 కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నీరుడి యాదగిరి ఇటీవలే బైక్ పై వెళుతుండగా కింద పడటంతో కాలుకు గాయమైంది దీంతో ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ యాదవ్, స్థానిక డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జామీన్ హై స్కూల్ 10వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 26 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్య గౌరీ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన జామీన్ హై స్కూల్ 10వ వార్షికోత్సవంలో శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నవాబ్, ప్రిన్సిపల్స్ సయ్యద్ జాహెద్ అలీ, సులేమాన్ మరియు మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు రషీద్ బైగ్, కస్తూరి బాల్ రాజ్, సయ్యద్ రషీద్, మక్సూద్ అలీ, కమలాకర్, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్ బైగ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీనిధి ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే


గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 26 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీనిధి ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్ - 2022 ను శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ శ్రీదేవి పోతుగుంట్ల, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు మీర్జా రషీద్ బైగ్, సయ్యద్ రషీద్, మక్సూద్ అలీ, కమలాకర్, మూర్తి, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్ బైగ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న పరకాల సిఐ

పరకాల : వార్త మిర్రర్ : ముఖం చాటుకున్న పరకాల సిఐ పుల్యాల కిషన్ రాజిపేటకు చెందిన ధర్మల భూమమ్మ (65) అనే వృద్ధురాలికి రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో సమీపంలో ఉన్న ఆటోలో ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా పరకాల సిఐ మాట్లాడుతూ. రోడ్డుపై నడుస్తున్న సమయంలో వాహనాలను చూసుకుంటూ వెళ్లాలని, అదేవిధంగా బయటకు వెళ్లేలాని అనుకున్నప్పుడు కుటుంబ సభ్యులు తోడుగా ఉండాలన్నారు. అతి వేగంగా వాహనాలు వెళ్లకూడదంటూ వాహనదారులకు సూచనలు ఇచ్చారు. అతివేగం వెళ్ళినచో ప్రమాదాలు జరుగుతాయని వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని అన్నారు. అజాగ్రత్తతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని పరకాల సిఐ అన్నారు.

## 4 కోట్లతో కాలనీని అభివృద్ధి చేసినందుకు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మల్లారెడ్డి నగర్ ఫేస్ -1 కాలనీ వాసులు



గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 26 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్ కాలనీ ఫేస్- 1 కు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో సుమారు రూ.4 కోట్లతో మంచినీటి పైపులైన్లు, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, కరెంటు వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ గోలిపల్లి దయాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుబ్బిరామి రెడ్డి, జనరల్ సెక్రెటరీ పద్మగిరి, ట్రెజరర్ రమణ, జాయింట్ సెక్రటరీ శివరాజ్, సజ్జా వెంకటేశ్వర రావు, ఎరుకలప్ప, కృష్ణారెడ్డి, లక్మా రెడ్డి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం వాసులు

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 26 : శనివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ప్రజలు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మునుగోడు ఉప ఎన్నిక ఎన్నిక ఇంచార్జ్ గా వ్యవహరించినందుకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, నగేష్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డంపల్లిలో వ్యక్తి హత్య కేసు నమోదు: ఎస్ఐ వి ప్రదీప్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 26/11 : తెలకపల్లి పాతకక్షలు మనసులో పెట్టుకొని వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై వి ప్రదీప్ కుమార్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన మిద్దెచంద్రయ్య (48 ) ను అదే గ్రామానికి చెందిన మిద్దె నాగరాజు పాలివారు కలిసి పాత కక్షలు మనసులో పెట్టుకొని శనివారం మిద్దె చంద్రయ్య పై దాడి చేసి హత్య చేసినట్లు ఎస్సై శనివారం సాయంత్రం తెలిపారు మృతుని భార్య లక్షమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి ప్రదీప్ కుమార్ తెలిపారు.



## ప్రజా సమస్యలపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ప్రత్యేక దృష్టి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 26 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు మరియు నాయకులు శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ.. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## భారత రాజ్యాంగం ఎంతో గొప్పది: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల : వార్త మిర్రర్ : భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని, మనకు క్రమశిక్షణ నేర్పించే పవిత్ర గ్రంథమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. రాజ్యాంగం అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలిచిందని, 72 ఎళ్లుగా రాజ్యాంగం అన్ని సామాజిక వర్గాల చరిత్రను తిరగరాసిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రూపకల్పన చేసిన ప్రభుత్వం తమదని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టి, పారధర్శకంగా అందించామని అన్నారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను మాట్లాడుతూ. భారతీయులైన మనం దేశ పౌరులందరికీ రక్షణగా, భారత దేశాన్ని సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాన్ని నెలకొలిపేందుకు, రాజ్యాంగాన్ని గౌరవిద్దాం, ముందు తరాలకు ఆ ఫలలాను అందిద్దామని పిలుపునిచ్చారు.



## డి పోచంపల్లి గ్రామంలో బొడ్డు రాయి పండుగకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

దుండిగల్, వార్త మిర్రర్ నవంబర్ 26 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డిపోచంపల్లి గ్రామంలో వచ్చే నెల 2,3,4 తేదీల్లో నిర్వహించనున్న బొడ్డు రాయి పండుగకు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొనాలని శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని కౌన్సిలర్లు, నాయకులు తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, రమా మాధవ రెడ్డి, రాము గౌడ్, డైరెక్టర్ వెంకటేష్, నాయకులు సుధాకర్ గౌడ్, వీరేశం యాదవ్, కొల్తూరి మల్లేష్, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లేష్ యాదవ్, సంతోష్, మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038